https://teluguislam.net


# షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ (ర.హ)

# ముఫ్తీ 'సవూదియా అరబియా'

## నమాజు గురించి జారి చేసిన కొన్ని తీర్పులను (ఫత్వాలను) సంక్షిప్తంగా తెలుసుకోండి.

1) సీతాకాలంలో మరియు వేసవికాలంలో మేజోళ్లపై మసహ్ విధానాన్ని పాటించవచ్చును.
2) వుజూ చేయకుండా తొడిగిన మేజోళ్లపై మసహ్ పద్దతి చెల్లదు. ఒక వేళ నమాజు నెరవేర్చి వుంటే ఆ నమాజు తిరిగి చదవాలి.
3) మేజోళ్లను తొడిగిన తరువాత వీర్యస్ఖలనం జరిగితే మేజోళ్లను తొలగించి స్నానం చేయాలి.
4) బహిష్టులు ఋతుస్రావమయినవారు తమ చేతులతో ఖుర్ఆన్ తాకకూడదు. కాని ఖుర్ఆన్ ఆయతులను లేక దుఆలను చదవవచ్చును. ఒకవేళ ఖుర్ఆన్ తాకాలంటే శుభ్రమైన వస్త్రంతో పట్టుకోవచ్చును.
5) వీర్యస్ఖలనం జరిగితే, స్నానం చేయక ముందు ఖుర్ఆన్ పారాయణం లేక దానిని తాకడం నిషిద్ధం.
6) ఆరుబయట మైదానంలో లేక ప్రయాణ వాహనంలో **ఖిబ్లా దిశను పరిశీలించి** పూర్తిగా నమ్మకం కుదిరిన తరువాత నమాజు చేయాలి. ఒకవేళ నమాజు చేసుకున్న తరువాత **ఖిబ్లాదిశ సరికాదని తెలిస్తే,** చేసిన నమాజు తిరిగి చదవనక్కర లేదు.

7) శరీరం కనపడేటట్టు పల్చటి వస్త్రాలు ధరించి నమాజు చేస్తే నమాజు నెరవేరదు.

8) **తహ్'యతుల్ మస్జిద్ నమాజు వాజిబ్.** మస్జిద్‌లో ఏ సమయాన్న వెళ్ళినా ముందు రెండు రకాతులు నెరవేర్చి తరువాత కూర్చోవాలి.

9) నమాజు నెరవేర్చడం నిషేధమైన సమయాలలో మస్జిద్‌లోనికి వెళ్ళితే, అప్పుడు కూడా **తహ్'యతుల్ మస్జిద్ నమాజు రెండు రకాతులు నెరవేర్చవలసిందే.**

10) శుక్రవారము ఇమామ్ గారు వేదికపై నిలబడి జుమా ఖుత్బా ప్రసంగిస్తున్నప్పుడు మస్జిద్‌లోనికి వేళ్ళితే, రెండు రకాతులు **తహ్'యతుల్ మస్జిద్** నమాజు నెరవేర్చిన తరువాత కూర్చోవాలి.

11) ఇమామ్ గారు సామూహికమైన నమాజు చేస్తుండగా ఎవరైనా రుకూలో కలుసుకుంటే అతనికి ఆ రకాతు పూర్తిగా పొందినట్లే, ఆ రకాతును తిరిగి చదవనక్కరలేదు. (అతనికి జమాతుగా చదివే పూర్తి పుణ్యం కూడా లభిస్తుంది).

12) ఫజర్ నమాజు సున్నతులు ఫర్జ్ నమాజుకు ముందు చదవని స్థితిలో సూర్యోదయం తరువాత చదవడం ఉత్తమం. అలాగే ఫర్జ్ నమాజు చదువుకున్న వెంటనే సూర్యోదయానికి ముందు కూడా చదువుకోవచ్చును.

13) ఫర్జ్ నమాజు లేక నఫిల్ నమాజు సజ్దాలో మరియు రెండు సజ్దాల మధ్య, అలాగే చివరి తషహ్హుద్‌లో **దరూద్ దుఆ** చదివిన తరువాత **మస్నూన్ దుఆలు** చదవటం ధర్మ సమ్మతమే.

https://teluguislam.net



14) ఫర్జ్ నమాజుల తరువాత సామూహికంగా చేతులు ఎత్తి దుఆ చేయడం ప్రవక్త ﷺ, లేక సహాబాల ఆచారం కాదు. అలా సమూహికంగా చేతులు ఎత్తి దుఆ చేయడం **బిద్అత్** కార్యం.

15) నమాజు తరువాత తస్బీహ్ పదాలు తమ కుడిచేతిపై ఎంచడం ప్రవక్త ముహమ్మద్ ﷺ సాంప్రదాయం. తస్బీహ్ పూసలపై లేక (ఇతర వస్తువుల ఆధారంగా) ఎంచడం మానుకోవడమే మంచిది.

16) ప్రవక్త ముహమ్మద్ ﷺ కుడిచేతిపైనే తస్బీహ్ పదాలు ఎంచేవారు.

17) ఎవరైనా నమాజు మరిచిపోతే జ్ఞాపకం వచ్చినప్పుడు చదువు కోవాలి. ఒకవేళ నమాజు నెరవేర్చానా! లేదా! అనే అనుమానంలో పడిపోతే, ఆ నమాజును కూడా నెరవేర్చాలి.

18) నమాజు చేస్తుండగా ముక్కులో నుంచి రక్తం వస్తే, దానిని చేతి గుడ్డతో శుభ్రం చేసుకొని, నమాజు పూర్తి చేయాలి. ఒకవేళ రక్తం నిలబడకుండా ఎక్కువ వస్తుంటే, నమాజు వదలేసి రక్తాన్ని ఆపే ప్రయత్నం చేసి తరువాత నమాజు తిరిగి పూర్తిగా చేయాలి.

19) ఎవరైనా మసీదులో రమజాన్ నెలలో తరావీహ్ నమాజు జరుగుతుండగా వస్తే, వారు ఇషా నమాజు సంకల్పం చేసి, ఆ నమాజులో కలుసుకోవాలి. ఇమామ్ గారు సలామ్ చేసిన తరువాత మిగిలిన రెండు రకాతులు పూర్తి చేసుకోవాలి.

20) శుక్రవారం జుమా నమాజు నెరవేర్చుటకు నలభై మంది ఉంటేనే నెరవేర్చాలి,అని అనేక ధర్మగురువుల అభిప్రాయం. కాని ఆ అభి ప్రాయానికి తగ్గట్టుగా నిజమైన ఆధారం లేదు.కావున ముగ్గురు వ్యక్తులున్నా జుమా నమాజు నెరవేర్చడం ధర్మ సమ్మతమే.

**(మఖాలాత్ వ ఫతావా అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్, ఉర్దు పుస్తకం: పేజి203-250)**